## ప్రత్యేక సంక్షిప్త ఓటర్ జాబితా సవరణ

– వర్ధన్నపేట రెవెన్యూ అధికారి



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట మండల పరిధిలోని సంబంధిత పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక సంక్షిప్త ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శుక్రవారం తహశీల్దార్ విజయ్ సాగర్ ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఆర్వో అధికారి అశ్విని తనాజీ వాకడే ఆదేశానుసారం 2024 కార్యక్రమంలో భాగంగా తేదీ 20.01.2024(శనివారం), తేదీ 21.01.2024(ఆదివారం) రెండు రోజుల పాటు ఈ కార్యచరణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. 01.01.2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఇప్పటి వరకు ఓటర్ జాబితాలో పేరు నమోదు కాని ఓటర్లు, ఓటర్ జాబితాలో పేరు, అడ్రస్ తప్పుగా నమోదైతే సరి చేయడం, ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరొక పోలింగ్ కేంద్రంకి ఓటు మార్పిడి వంటి దరఖాస్తులను సంబంధిత పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓలు దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. అందువల్ల ఈ సదవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి



వేములవాడ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మేడారం జాతర సమయం దగ్గర పడుతున్న సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం భక్తుల సందడి నెలకొంది. ఆనవాయితీగా రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు వెళ్లాల్సిన భక్తులు మొదటిగా వేములవాడ రాజన్న స్వామిని దర్శించుకోవడం ఆచారంగా మారింది. దీంతో అధికంగా భక్తుల సంఖ్య పెరగడం వల్ల ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయంలో అర్చక స్వాములు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకున్నారు.

## ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మొక్కను నాటిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వివిధ రకాల మొక్కలతో హరిత ప్రాంగణంగా రూపుద్దిద్దుకుంటుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం చుట్టూ వివిధ రకాల పూల మొక్కలతో పాటు, ఆకర్షణీయమైన మొక్కలను ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నాటారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ మొక్కను నాటి నీటిని పోశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం చుట్టూ 10వేల మొక్కలను నాటి హరిత ప్రాంగణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా వివిధ రకాల మొక్కలను నాటడం జరిగిందన్నారు. కలెక్టరేట్ ఆవరణ మొత్తం పచ్చదనంతో ప్రశాంత వాతావరణం ఉట్టిపడే విధంగా వేలాది మొక్కలను నాటినట్లు తెలిపారు. కలెక్టరేట్ లో నాటిన మొక్కల సంరక్షణకు ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొక్కలు ఎప్పుడూ పచ్చదనంతో కళకళలాడే విధంగా సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్ఓ వై.వి.గణేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దొంగల ముఠా అరెస్టు చేసిన పోలీసులు

– చోరీ చేసిన 5లక్షల సొత్తు స్వాధీనం

– అరెస్ట్ చేసిన పోలీసులను అభినందించిన డీసీపీ




నర్సంపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఇళ్ళల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠా పోలీసుల చేతికి చిక్కారు. శుక్రవారం నర్సంపేట పోలీస్ స్టేషన్ లో వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట, ఖానాపురం మండలాల్లో తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడిన ముఠాను నర్సంపేట పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు. నిందితులు ముగ్గురు ఇళ్లలో చోరి చేసి, కాజేసిన సొత్తు 5 లక్షలు రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్న మదిపెద్ది వినయ్, బాదం సాయి కుమార్, గొటకుల నవీన్ లను రిమాండ్ కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. దొంగతనాలు జరుగుతున్నాయని వచ్చిన పిర్యాదులు మేరకు కేసు నమోదు చేసి, త్వరితగతిన దర్యాప్తు చేసి దొంగలను పట్టుకున్న సీఐలు రవికుమార్, కిషన్, ఎస్సైలు, సిబ్బందిని డీసీపీ రవీందర్ అభినందించారు.

## వాలీబాల్ పోటీలో విజేతలకు బహుమతులు



ఐనవోలు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మండలంలోని పున్నేలు గ్రామం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కత్తి దేవేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ హాజరైనారు. పోటీలో పాల్గొని ప్రతిభను కనబరిచి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గిరిజన సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, సీనియర్ నాయకులు వాకిటి చందర్ రెడ్డి, ఎండి చాంద్ పాషా, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీమోర్చ రాష్ట్ర అధ్యక్షుడిగా కొండేటి శ్రీధర్ ఎన్నిక

– పట్టణ కేంద్రంలో టపాసుల మోత



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో బిజెపి నేతలు అంబేద్కర్ సెంటర్ వద్ద శుక్రవారం టపాసులు మోత మోగించారు. వారు తెలిపిన వివరాల మేరకు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ని ఎస్సీమోర్చ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా సంబరాలు జరుపుకున్నట్లు తెలిపారు. ఈ సంబరాల్లో బిజెపి పట్టణ అధ్యక్షులు చిటూరి రాజు, మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, పెద్దురి రాజ్ కుమార్, కొండేటి సత్యం, గిరిప్రసాద్, దేవేందర్ రావు, బాబు, సందీప్, మల్లెపాక అనిల్, కామ రవి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర పనులు పరిశీలించిన జిడబ్ల్యూఎంసీ కమిషనర్



వరంగల్, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: అమ్మవారిపేటలో ఫిబ్రవరి 20న జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను శుక్రవారం జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న ఎంఎల్ డి, ఎఫ్ఎస్ ఎస్టిపి పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రేటర్ వరంగల్ పరిధిలోని పలు డివిజన్లలో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడలను పరిశీలించి, తక్షణమే తొలగించాల్సిందిగా పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. వారి వెంట పలువురు అధికారులు ఉన్నారు.

## రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

– మంత్రికి విన్నవించుకున్న ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) ని సెక్రటేరియట్ లోని ఛాంబర్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వారికి విన్నవించుకున్నారు. అనంతరం భూపాలపల్లి నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితులపై కొంత సమయం పాటు చర్చించారు. నియోజకవర్గంలో పలు రోడ్లకు నిధులు వెంటనే మంజూరు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. ఎమ్మెల్యే విన్నపంపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సూరం వీరేందర్ ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేద్దాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ప్రభుత్వ విభాగాల సమన్వయంతో పాటు ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాల నివారణకై పనిచేద్దామని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. ఈనెల 15వ తేదిన నుండి వచ్చే నెల ఫిబ్రవరి 14వ తేదీ వరకు నిర్వహించే జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని, వరంగల్ పోలీస్ అధ్యక్షతన వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర రోడ్డు రవాణా విభాగం, పోలీసు అధికారులు, స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్, బులియన్ మర్కెట్, ఇతర వ్యాపార సముదాలకు చెందిన కార్యవర్గ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ దేశం వ్యాప్తంగా గంటకు యాబ్బెకి పైగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటే ఇందులో 19మంది మరణిస్తున్నారు. రోజు రోజుకి వాహనాల సంఖ్య ఘననీయంగా పెరుగడంతో అదే స్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతునాయని పేర్కొన్నారు. ఈ ప్రమాదాల్లో మరణించిన వ్యక్తుల కుటుంబాలు రోడ్డున పడటంతో పాటు వారి కుటుంబ సభ్యుల జీవితాలు చిద్రమవుతున్నాయని అన్నారు. ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వ విభాగాలతో పాటు ప్రజలు సైతం భాగస్వాములు కావాలని కోరారు. అందుకు ముందుస్తూ ప్రణాళిక రూపోందించుకోవాల్సిన అవసరం వుందన్నారు. ఇందుకోసం హైస్పీడ్ వాహనాల వినియోగంలో వాహనదారులతో పాటు వారి కుటుంబ సభ్యులకు రోడ్డు ప్రమాదాలపై అవగాన కల్పించాలన్నారు. అతి వేగంతో మద్యం సేవించి, వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రిమించడమే అన్నారు. కళాశాల విధ్యార్థులతో పాటు, ప్రజలకు అవగాహన తరగతులను నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై జాతీయ, స్టేట్ ప్రధాన రోడ్డు మార్గాలను కలిపే రోడ్లకు అనుసంధానమైన గ్రామాల్లో రోడ్డు సేఫ్టీ కమీటీలను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించడం ద్వారా మరణాల శాతాన్ని తగ్గించగలమని భావించారు. ప్యాసింజర్ వాహనదారుల్లో మార్పు వచ్చే విధంగా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు సేఫ్టీ విభాగానికి చెందిన ఇన్‌స్పెక్టర్ రవి రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన చర్యలపై అధికారులు పలు సూచనలు చేసారు. అనంతరం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై రవాణా శాఖ రూపోందించిన వాల్‌పోస్టర్లు, కరప్రతాలను పోలీస్ కమిషనర్ అవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ అఫీసర్ పురుషోత్తం, ఆర్టీఓ రంగరావు, ఏసిపిలు జితేందర్ రెడ్డి, రమేష్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు వెంకన్న, సీతారెడ్డి, సుజాత, యం.వి.ఐలు రమేష్ రాథోడ్, రవీందర్, స్వర్ణలత, షాలిని, ఫహిమా, శ్రీనివాస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, బిలియన్ మార్కెట్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ ఇతర వ్యాపారస్తులు పాల్గోన్నారు.

